



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 40 | బుధవారం 5 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 40 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 5 WEDNESDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


## ఎన్డీయే గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవనిలా పనిచేస్తోంది

**అమరావతి,** ఎన్డీయే గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవనిలా పని చేస్తోందని, రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మూడు పార్టీల నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఐకమత్యంతో మెలగాలని, ఒకరినొకరు గౌరవించుకునే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టాలని కార్యకర్తలను కోరారు. మూడు పార్టీలు ప్రజల్లో ఉంటే భవిష్యత్తులో ఏ పార్టీ అధికారంలోకి రావడానికి అవకాశం ఉండదని, శాశ్వతంగా ఎన్డీయేనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు, ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభను ఏర్పాటుచేశారు. ఈ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు.



**భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్సీలకు అభినందనలు:** ఎన్డీయే తరపున విజయం సాధించి ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖరంను అభినందిస్తున్నా. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్లతో, 93 శాతం స్ట్రైక్‌రైట్‌తో గెలిచాం. ఇప్పుడు పోటీ చేసిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఘన విజయం సాధించాం. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన శ్రీనివాసులుకు రెండో ప్రాధాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చాం. 2023లో జరిగిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ గెలిచాం. ప్రజలకు నమపై ఉన్న విశ్వాసంతో గెలిపించారు. పనిచేసే వారినే ప్రజలు గెలిపిస్తారు. పొత్తులో భాగంగా తెనాలి సీటును నాదెండ్ల మనోహర్ కేటాయిస్తున్నామని చెప్పగానే ఆలపాటి రాజేంద్ర ఎదురు మాట్లాడకుండా సహకరించారు. నాదెండ్ల మనోహర్ కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడి భారీ మెజారిటీ తీసుకొచ్చి మాట నిలబెట్టుకున్నారు. పార్టీకోసం కట్టుబడి పని చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చాం.

**కలిపి పనిచేస్తే కూటమికి తిరుగుండదు:** ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కలిసి పనిచేస్తే కూటమికి తిరుగు ఉండదు. అధికారంలోకి వచ్చాక విజయం కోసం పనిచేసిన వారిని విస్మరించకూడదు. కలిసి పని చేసినప్పుడే ఫలితాలు అనూహ్యంగా ఉంటాయి. 2024ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలందరికీ ఒకే పిలుపిచ్చాం...రాష్ట్రాన్న పునర్నిర్మించాల్సిన అవసరం ఉంది, కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత తీసుకోండని కోరాం. వందకువంద శాతం పని చేశారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిశాం, కూటమి విజయానికి పనిచేయాలని జనసైనికులను పవన్ కళ్యాణ్ కోరితే వారు కూడా బ్రహ్మాండంగా పని చేశారు. పురంధేశ్వరి పిలుపుతో బీజేపీ కార్యకర్తలు కూడా క్రమశిక్షణతో పని చేశారు. ఆ ఎన్నికల్లో సమైక్యంగా పనిచేసి విజయం సాధించాం.

**మూడుముక్కలాటతో సర్వనాశనం చేశారు:** రాజధాని అమరావతిని స్మశానం అన్నారు. 3 రాజధానునుల పేరుతో మూడు ముక్కలాటలాడి అభివృద్ధి చేయకుండా సర్వనాశనం చేశారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు ప్రపంచ బ్యాంకు ద్వారా అందించింది. మేం 72 శాతం పనులు పూర్తి చేసిన పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. 2019లో మళ్లీ మన ప్రభుత్వం వచ్చి ఉంటే 2020కి పోలవరం పూర్తయ్యేది. కానీ గత ప్రభుత్వ చేతకాని తనం వల్ల డయాఫ్రంవాల్ కొట్టుకుపోయింది. విచ్ఛిన్నమైన ప్రాజెక్టును చూసి బాధపడ్డ మొదటి వ్యక్తిని నేను. పండుగపూట కూడా కేంద్రమంత్రిని కలిసి ప్రాజెక్టు పూర్తికి సహకరించాలని ఒత్తిడి తెచ్చాను. ఇటీవల కేంద్రం ముందుకొచ్చి రూ.12,150 కోట్లు కేటాయించి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందకు సహకారం ఇచ్చింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ మళ్లీ రాదనుకున్నారు. ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి, కార్మికశాఖ మంత్రితో ఒకటే చెప్పాను...స్టీల్‌ప్లాంట్ ఏపీ సెంటిమెంట్, విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రాజెక్టు కోసం ప్రాణ త్యాగం చేశారని, నిర్లక్ష్యం చేయొద్దని కోరా. దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రం రూ.11,400 కోట్లు కేటాయించింది. విశాఖ రైల్వే జోన్ వస్తుందని కూడా ఎవరూ ఊహించలేదు. రైల్వేజోన్‌కు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు. రాష్ట్రానికి 6.5 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చాం...తద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి.

**ప్రజలు మనల్ని నమ్మితే వదిలిపెట్టరు:**
ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఆలోచించాలి...మీరు శాశ్వతంగా ప్రజాప్రతినిధులుగా ఉండాలంటే మీ చేతుల్లో ఉంది, సాధ్యం అవుతుంది. కానీ వన్ టైం ప్రతినిధిలుగా ఉండాలనుకుంటే మీ ఇష్టం. సాధారణంగా ప్రధానపార్టీలు పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసేవి కాదు. స్వతంత్రులు నిలబడేవారు. కానీ రాయలసీమ పశ్చిమతో ప్రారంభించి 5 స్థానాలు గెలిచేదాకా వచ్చాం. ఏ వ్యక్తైనా రాజకీయాల్లో ప్రజలకు మంచి చేస్తే, మనం ఉన్నాం అని నమ్మితే ప్రజలు వదిలిపెట్టరు. కుప్పంలో నేను 8 సార్లు గెలిచాను. ప్రజలకు అందుబాటులో ఉండి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే నిత్యం గెలుస్తాం. మనపై చాలా బాధ్యతలు ఉన్నాయి. 4వ సారి సీఎం అయ్యా. గత పాలకుల విధ్వంసంతో అన్ని విధాలా దోపిడీకి గురైన రాష్ట్ర పరిస్థితి తలుచుకుంటే నిద్ర పట్టడం లేదు. ప్రజలకు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాం. ఖజానా చూస్తే దిక్కుతోచడం లేదు. క్లిష్టమైన పరిస్థితులు వచ్చినప్పుడు ఎన్డీయే అనునిత్యం ఆలోచిస్తోంది. అధికారంలోకి రాగానే మొదటి నెలలోనే రూ.4 వేలు పింఛన్ ఇచ్చాం. అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశాం. త్వరలోనే తల్లికివందనం కింద రూ.15 వేలు, అన్నదాత కింద కేంద్రం ఇచ్చేవి కలుపుకుని రూ.20 వేలు, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తాం. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చదువుకున్న వాళ్లు మనల్ని గెలిపించారు. గత ఎన్నికల్లో 57 శాతం ట్లు వస్తే ఇప్పుడు 63 శాతానికి ఓటు శాతం పెరిగింది. ప్రజల్లో మరింత నమ్మకం పెరిగింది. పట్టభద్రులకు కూటమి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నా.

**9 నెలల్లోనే తలసరి ఆదాయం పెరిగింది:**
డబుల్ ఇంజన్ సర్కారు ఉంటేనే అభివృద్ధి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రం కోసం పని చేస్తాయి. కేంద్రంలో ఏ చిన్న ఇబ్బంది ఉన్నా వెంటనే పరిష్కరించుకుని ముందుకెళ్లే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టాం. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ కీలక పాత్ర పోషించబోతోంది, నాలెడ్జ్ ఎకానమిలో యువత, ఉద్యోగులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. 2047 నాటికి దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా ఏపీ ఉండాలనేది నా ఆకాంక్ష. 9 నెలల్లోనే 12.9 వృద్ధిరేట్ సాధంచాం...దీని ద్వారా తలసరి ఆదాయం పెరిగింది. హెల్తీ, వెల్దీ, హ్యాపీ సమాజమే లక్ష్యంగా ఎన్డీయే ముందుకెల్తుంది. ఆదాయం ఉంటే చాలదు ఆరోగ్యం, ఆనందం ఉండాలి. ఇవన్నీ ఉండాలంటే దానికి తగ్గ వేదిక ఉండాలి. సమాజంలో పేదరికం లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. ఆర్థిక అసమానతలు లేకుండా చేస్తాం.

**లాలూచీ పడి వైసీపీ నేతలకు పనులు చేయొద్దు:** కొందరు టీడీపీ, కూటమి నేతలు వైసీపీకి పని చేస్తున్నారు. మీరు చేయాల్సింది...ఎన్డీయే నేతలకు, కార్యకర్తలకు. రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తాం, ప్రజలందరికీ అభివృద్ధి చేస్తాం. కార్పొరేషన్ ఛైర్మన్లు, ట్రస్ట్ బోర్డుల్లో ఎన్డీయే నాయకులు ఉంటారు. ఆ గౌరవం ఎన్డీయే నాయకులే ఉండాలి. వైసీపీతో లాలూచీ పడే నాయకులు చెప్తున్నాం. మొన్న ఈ మాట చెప్పినందుకు వైసీపీ నేతలు గుంజుకుంటున్నారు. వైసీపీ నేతలు లంచాలు ఇచ్చి అవినీతి పనులు చేసుకోవాలని చూస్తున్నారు... జాగ్రత్తగా ఉండాలి, మీ ఆటలు సాగనివ్వను. మళ్లీ చెప్తున్నా....సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ ఇస్తాం. దబాయించాలని చూస్తే పగటి కలలే మిగులుతాయి. గత పాలకులు రాజకీయాలను కలుషితం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేశారు. తప్పు చేసిన వారిపట్ల చట్టం తనపని తాను చేసుకుపోతుంది.

**వృధా నీటిని బనకచర్లకు తీసుకెళ్తామంటే అభ్యంతరం చెప్పొద్దు:**
తెలుగుజాతికి విజ్ఞప్తి చేస్తున్నా...తెలంగాణకు ప్రజలను కూడా కోరుతున్నా. పోలవరం నీళ్లు బనజకచర్లకు తీసుకెళ్తాం. సముద్రంలోకి పోయే వృథానీటిని సీమకు తీసుకెళ్తామంటే అభ్యంతరం చెప్పొద్దు. తెలుగుదేశంపార్టీ తెలుగుజాతి కోసం పెట్టిన పార్టీ. నాడు, నేడు తెలుగుజాతి కోసమే పనిచేస్తాం. రాష్ట్ర విభజన సమయంలోనూ రెండు ప్రాంతాలు సమానమని, రెండుకళ్లు అని, సమన్యాయం చేయమని అడిగాను. రెండు చోట్లా నమ్మారు. తెలంగాణలో 20 స్థానాలు ఇచ్చారు...ఇక్కడ అధికారమిచ్చారు. సముద్రంలోకి వెళ్లే నీటిని తీసుకెళ్తామంటే హక్కు లేదంటున్నారు. తెలంగాణలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును నేను ఎక్కడా, ఎప్పుడూ వ్యతిరేకించలేదు...స్వాగతించాను. గోదావరిపై ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకోమని చెప్పా. గోదావరి తెలుగువారికి శ్రీరామ రక్ష. ఏటా 1000 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. రాజకీయ నేతలకు పాజిటివ్‌గా ఆలోచించాలి.

## వనతారాలో పర్యటన... పులి పిల్లలకు పాలు తాగించిన ప్రధాని మోదీ...



అమరావతి: రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ కలల ప్రతిరూపం... వనతారా కృత్రిమ అభయారణ్యం. ఇక్కడ రకరకాల జంతు జాతులు, పక్షి జాతులు మనుగడ సాగిస్తున్నాయి. ముఖ్యంగా, గాయపడిన, వ్యాధుల బారిన పడిన జంతువులకు, పక్షులకు చికిత్స అందిస్తూ, వాటిని



జాగ్రత్తగా కాపాడుతుంటారు. గుజరాత్ లోని జామ్ నగర్ వద్ద ఉన్న 3 వేల ఎకరాల స్థలంలో అనంత్ అంబానీ ఒక అద్భుతమైన అరణ్యాన్ని సృష్టించారు. మొత్తమ్మీద ఇది ఒక వన్యప్రాణి పునరావాస కేంద్రం అని చెప్పవచ్చు. తాజాగా వనతారా అడవిని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. అనంత్ అంబానీ స్వయంగా ప్రధాని వెంట ఉండి... ఈ కృత్రిమ అరణ్యంలోని వింతలు, విశేషాలు వివరించారు. ప్రత్యేక ఎన్ క్లోజర్లలో ఉన్న పులులను, సింహాలను ఆసక్తిగా తిలకించారు. ఏనుగులు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలకు ఆహారం అందించారు. పులులు, సింహాల కూనలకు స్వయంగా పాలు తాగించారు. వనతారా సెంటర్ డాక్టర్లు, ఇతర స్టాఫ్ తో ప్రధాని మోదీ ముచ్చటించారు. మోదీ వచ్చే సమయానికి... ఇక్కడి వైద్య కేంద్రంలో ఓ చిరుతకు శస్త్రచికిత్స జరుగుతోంది. మోదీ ఆ శస్త్రచికిత్స జరుగుతున్న తీరును పరిశీలించారు. ఓ ఏనుగుకు ఎంఆర్ఐ స్కానింగ్ జరుగుతుంటే, అక్కడికి కూడా వెళ్లారు. ఇక్కడి వైల్డ్ లైఫ్ రీసెర్చ్ సెంటర్ లోని ల్యాబ్ ను కూడా పరిశీలించారు.

## 'తల్లికి వందనం' పథకంపై త్వరలోనే గైడ్ లైన్స్: మంత్రి లోకేశ్



అమరావతి: కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని త్వరలోనే అమలుచేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ ను త్వరలోనే ప్రకటిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ పథకానికి బడ్జెట్ 2025-26లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఇక మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో వైసీపీ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ బదులిచ్చారు. 'తల్లికి వందనం' సహా అన్ని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్న లోకేశ్.. నిరుద్యోగ భృతిపై సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంపై గత వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని విమర్శించారు. చంద్రబాబు నేతృత్వంలో గత టీడీపీ హయాంలో 1.82 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి తీరుతామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

## వర్మకు షాకివ్వబోతున్న పవన్ ?

### జనసేనలోకి ఆ మాజీ ఎమ్మెల్యే..!



అమరావతి: ఏపీలో నిన్న మొన్నటివరకూ అంతగా చర్చల్లో ఉండని పిఠాపురం పేరు చెబితే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా గుర్తుపట్టే పరిస్థితి. దీనికి ఓ కారణం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయడం కాగా.. మరో కారణం టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి టికెట్ ఆశించిన వర్మను కాదని చంద్రబాబు ఇక్కడి నుంచి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారు. దీంతో పాటు వర్మకు కూటమి ప్రభుత్వంలో తొలి ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. కానీ కూటమి గెలిచాక సీన్ రివర్స్ అయింది.వర్మకు దక్కుతుందని భావించిన ఎమ్మెల్సీ సీటు దక్కకపోగా.. టీడీపీతో జనసేన గ్యాప్ పెరుగుతూ పోయింది. ఇప్పుడు పిఠాపురంలో వర్మను పట్టించుకునే జనసేన నేతలే కరువయ్యారు. దీంతో వర్మలో కూడా అసంతృప్తి పెరిగిపోతోంది. పవన్ కళ్యాణ్ కోసం సీటు త్యాగం చేయడంతో పాటు దగ్గరుండి గెలిపించిన తనను అటు జనసేన కానీ, ఇటు టీడీపీ కానీ పట్టించుకోకపో వడంతో వర్మ అసంతృప్తితో రగిలిపోతు న్నారు. దీంతో ఈసారి ఎమ్మెల్సీ కోటాలో ఆయనకు కచ్చితంగా సీటు దక్కుతుం దని అంతా భావించారు. కానీ అక్కడే పవన్ ఓ ఎత్తు వేశారు. ఇప్పటికే పిఠాపు రంలో మాజీ ఎమ్మెల్యేగా కాస్తో కూస్తో పట్టున్న వర్మకు ఎమ్మెల్సీ ఇస్తే నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ ఏర్పాటు అవుతుందని భావించి దూరంగా ఉంచుతున్న పవన్ కళ్యాణ్.. ఇప్పుడు మరోసారి ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చేలోపే అదే నియోజకవర్గానికి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబును రంగంలోకి దింపారు. ఆయనతో తాజాగా భేటీ అయిన పవన్ కళ్యాణ్.. జనసేన పార్టీలోకి ఆహ్వానం పలికారు. దీంతో దొరబాబు త్వరలో జనసేన తీర్థం పుచ్చుకోవడం ఖాయమైంది. ఇలా దొరబాబు ఎంట్రీతో పాటు ఆయనకు వీలైతే ఎమ్మెల్సీ పదవి కూడా ఇప్పించేందుకు ప్రయత్నాలు మొదలయ్యా యని అంటున్నారు. అదే జరిగితే ఇక పిఠాపురంలో వర్మకు తలుపులు మూసుకుపోయినట్లే భావించాల్సి ఉంటుంది. దీంతో ఇప్పుడు వర్మ పరిస్థితి ఏంటన్న దానిపై పిఠాపురంలో చర్చలు జరుగుతున్నాయి. అదే సమయంలో పవన్ కళ్యాణ్ చాకచక్యం, ముందుచూపుపైనా జనం చర్చించుకుంటున్నారట.

## ఈవీఎం అయినా... బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే: నారా లోకేశ్

అమరావతి: ఈవీఎం అయినా.. బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 నెలల్లో అధికారంలోకి రావడమైనా, 9 నెలల్లో సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించినా ఒక్క టీడీపీకే సాధ్యం అని ఉద్ఘాటించారు. "9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత విశ్వ విఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు గారిది. 9 నెలల్లో రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమమేంటో చేసి చూపించిన పేదల నాయకుడు, మన ప్రియతమ నాయకుడు మన చంద్రన్న గారు. వేదికపై ఉన్న పెద్దలందరికీ నమస్కారాలు. ఈ విజయం ఒక చరిత్ర. పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటి సారి ఐదుకు ఐదు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు గాను ఐదు ఎమ్మెల్సీలు టీడీపీ కైవసం చేసుకుంది. మండలిలో మన ఎమ్మెల్సీలు పులుల్లా పనిచేస్తున్నారు.




# అప్పికట్లలో రెచ్చిపోతున్న రేషన్ బందిపోటు







**పట్టపగలే యదేచ్చగా అక్రమ రేషన్ రవాణా ...**

**అధికారాన్ని అడ్డంపెట్టుకుని అక్రమ రేషన్ కి పాల్పడుతున్న కూటమి నేత...**

**అధికారం ఉంది ఎందుకు అక్రమంగా సంపాదించుకోవాడానికే కదా ..!!**

**అంటూ హితవు పలుకుతున్న అప్పికట్ల రేషన్ మాఫియా నేత.**

**ధృతరాష్ట్రుల్లా వ్యవహరిస్తున్న అధికారులు.**

**అధికార పార్టీ అండదండలున్నాయన్న భయమా? లేక పనిచేయని స్థాయిలో అధికారుల చేతులు తడిచాయా?**

**బాపట్ల అధినాయకుడు సదరు రేషన్ స్మగ్లర్ పై దృష్టి సారించాలంటున్న ప్రజలు.**

రాయల్ జర్నలిజం( బాపట్ల జిల్లా ప్రత్యేక ప్రతినిధి) మార్చి 04 : ఆ నాటి గాంధీ పల్లెలే దేశానకి పట్టుకొమ్మలని పిలుపునిచి దేశ ప్రగతికి బాటలు వేస్తె నేటి గాంధీలు మాత్రం పల్లెల్లో ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్న బియ్యాన్ని భకాసురుల్లా లాగేసుకుంటూ అక్రమార్జనకు తెరలేపారు... ఈ తతంగం మొత్తం అప్పికట్ల కేంద్రం గా సాగుతుందన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. నియోజకవర్గ పరిధిలోని రూరల్ ప్రాంతాలలో తన అనుచరులను ఎక్కడికక్కడే ఏర్పాటు చేసుకుని అక్రమ రేషన్ మాఫియాకు ఒడిగాట్టారట ఆ కూటమి నేత.

**అంతా తానే....**

అప్పికట్ల కేంద్రంగా నియోజకవర్గంలోని పట్టణ, గ్రామాలనుండి ఉచిత బియ్యం మొత్తం అప్పికట్ల మిల్లులోనే ఉన్నాయంటే ఏ మాత్రం అతిశయోక్తి లేదంటున్నారు నియోజకవర్గం ప్రజలు. ఇతగాడి దెబ్బకు గతం లో రేషన్ మాఫియా నిర్వహించిన వారి మిల్లులు సైతం మూతపడ్డాయాంటే ఏ స్థాయి లో అక్రమ రేషన్ కి పాల్పడుతున్నాడో స్పష్టంగా అర్ధమవుతుంది. నియోజకవ ర్గంలోని పేద ప్రజలకు అందించవలసిన రేషన్ బియ్యం మా త్రమే లాక్కోవటం కాకుండా పక్కనియోజకవర్గమైన పొన్నూరు నుండి కుడా భారీ స్థాయిలోనే రేషన్ బియ్యన్ని తన మిల్లుకు దిగుమతి చేసుకుంటున్నాడనే ఆరోపణలు అతగాడిపై లేకపోలేదు. అధికారం అడ్డంపెట్టుకుని పేదలకు అందవలసిన బియ్యాన్ని భక్షిస్తున్న ఈ రేషన్



మాఫియా నేత ఆగడాలు రోజు రోజుకు పెరుగిపోతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రేషన్ డీలర్లను బెదిరిస్తున్న డాన్....**

నియోజకవర్గ పరిధిలో మీకు రేషన్ డీలర్షిప్ ఉండాలి అంటే సదరు రేషన్ మాఫియా నేతకు ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేయకుండా తన మిల్లుకు చేరవేయాలి లేకుంటే మీ డీలర్ షిప్ అర్థాంతరంగా తొలగింపచేస్తానని హుకుం జారీ చేశాడట ఆ అప్పికట్ల డాన్. రేషన్ మాఫియా నేత బెదిరింపులకు డీలర్ లు తలోగ్గక తప్పడం లేదని వాపోతున్నారని వినికిడి.

**డాన్ కు కలిసొస్తున్న రహదారులు...**

బాపట్ల నియోజకవర్గంలో అప్పికట్లకు వెళ్లడానికి అనేక రహదారులు ఉండటంతో అక్రమ రేషన్ దందా యదేచ్చగా సాగుతుంది. పిట్టలవారిపాలెం మండలం నుండి వచ్చే రేషన్ మొత్తం యాజలి నుండి అప్పికట్లకు ఒకటే రూటు అదే విధంగా కర్లపాలెం మండలం నుండి వచ్చే రేషన్ బియ్యం కొండూబోట్లవారిపాలెం మీదుగా అప్పికట్లలోని ఒక మిల్లుకు చేరుతున్నాయి. ఈ రహదారులలో జన సంచారం తక్కువగా ఉండటం, పోలీస్ లు కూడా అస్సలు కనిపించకపోవటం ఆ అక్రమ రేషన్ నేతకు బాగా కలిసివస్తుందనే చెప్పాలి. ఈ డాన్ కు బాపట్ల నియోజకవరం మరియు చుట్టుప్రక్కల నియోజకవర్గాలనుండి ఇద్దరు కృష్ణులు సరఫరాచేస్తున్నారట, ఇటీవల ఓ కృష్ణుడు సరఫరా చేస్తున్న రేషన్ వాహనాన్ని పోలీసులు పట్టుకున్నప్పటికి రవాణా జోరు ఏమాత్రం తగ్గలేదు.

**పార్టీ కి తప్పదు భారీ మూల్యం :**

సాధారణం గా తమపార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పరమైన కాంట్రాక్టు పనులు చేసుకుంటారు, మరికొందరు తమ కుటుంభ సభ్యులకు లేదా తన సమీప బంధువులకు ఉద్యోగం లేదా ఉపాధి అందేలా చూసుకుంటారు. కానీ ఈ నేత మాత్రం అధికారాన్ని అడ్డం పెట్టుకుని పేద ప్రజల బియ్యాన్ని అమ్ముకుంటూ సొమ్ముచేసుకుంటున్నడట పులితోలు కప్పుకున్న ఈ తోడేలు. గత ప్రభుత్వం హయాం లో ఆ పార్టీ నేతలు అక్రమ రేషన్, అక్రమ మైనింగ్ చేశారన్న విమర్శలు గుప్పించి, అక్రమాలకు పాల్పడిన వారి అంతుతెలుస్తామన్న కూటమి ప్రభుత్వం నేడు తమ సొంత గూటిలోనే ఇంతటి దుర్మార్గానికి పాల్పడుతున్న రేషన్ డాన్ ను ఎలా పెంచి పోషిస్తున్నారు అన్న ప్రశ్నలు నియోజకవర్గం లో వినిపిస్తున్నాయి. సదరు నేత వ్యవహార శైలితో పార్టీ కి తీవ్ర నష్టం వాటిల్లకతప్పదంటున్నారు బాపట్ల నియోజకవర్గ ప్రజలు. అధికారం అడ్డంపెట్టుకుని అడ్డదారుల్లో కోట్లకు పండగలేత్తాలని చూస్తున్న ఆనేత తీరు పై నియోజక వర్గం నాయకుడు కలుగ చేసుకొని వెంటనే నిలుపుదల చేయకపోతే చివరకు పార్టీ కేచెడ్డపేరు వచ్చే ప్రమాదం లేకపోలేదు. నాయకుడు స్పందించి అక్రమ రేషన్ మాఫియా డాన్ కు కళ్ళే వేసి తన నిజాయితీ నిరుపించుకుంటారో లేక........ అధికారులు అప్పికట్ల కేంద్రంగా జోరుగా సాగుతున్న ఈ రేషన్ మాఫియా డాన్ తీరుపై ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలి..

**(అప్పికట్ల లో కొనసాగుతున్న అక్రమ రేషన్ మాఫియా ఆగడాలపై మరికొన్ని విశేషాలు మీ "రాయల్ జర్నలిజం" మరో సంచికలో లో..)**

## పంట కాల్వను పూడ్చేలా చెత్తను వేస్తున్నారంటు పంచాయతీ అధికారులపై కలెక్టర్ ఫైర్....



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 04 : పంట కాల్వలో వేసిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పంచాయతీశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు వద్ద మేజర్ కాల్వను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. పంట కాల్వను పూడ్చేలా చెత్తను వేస్తున్నారని పంచాయతీ అధికారులను కలెక్టర్ మందలించారు. పర్యావరణం దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దిగువ ప్రాంతంలో పదివేల ఎకరాలకు సాగునీరు వెళ్లాల్సి ఉండగా చెత్త వేయడంతో కాల్వ పూడిపోతుందన్నారు. తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలకు నష్టం వాటిల్లుతుంటే పట్టించుకోరా అంటూ నిలదీశారు. డంపింగ్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలంలో చెత్త వేయనివ్వడం లేదని, కొందరు కోర్టులో కేసు వేశారని పంచాయతీ సెక్రెటరీ, ఉప తహసిల్దార్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. డంపింగ్ యార్డ్ స్థలం లేక రహదారి పక్కనే ఉన్న కాల్వలో వేయాల్సి వచ్చిందని కలెక్టర్ కి తెలిపారు. సమీపంలోని స్మశాన స్థలం, మిగిలిన కాళీ స్థలాలపై కలెక్టర్ ఆరా తీశారు. యుద్ధ ప్రాతిపదికన చెత్త తొలగించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్షణమే భూమి సర్వే చేసి 50 సెంట్లు భూమిని ఎస్ డబ్ల్యూ పి సి కి కేటాయించాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం లేదని, పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరబడిందన్నారు. నూతనంగా కేటాయించే స్థలంలో చెత్త సంపద కేంద్ర ఏర్పాటు చేయాలన్నారు. ఇకనుంచి చెత్త బయట కనపడరాదని హెచ్చరించారు. పంట కాల్వలను ఆక్రమిస్తూ చెత్త వేయడంపై జలవనరుల కాల్వల అధికారులను ప్రశ్నించారు. పర్యావరణం దెబ్బతింటుంటే చూస్తూ ఊరుకుంటారా అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలో చెత్త వేయరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు, పనుల మంజూరుపై అధికారికంగా ఉత్తర్వుల రాగానే కాల్వలో గుర్రపు డెక్క వెంటనే తొలగించాలన్నారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి



ప్రభాకర్, జల వనరుల కాల్వల పర్యవేక్షణ ఈఇ మురళి కృష్ణ, ఆర్డీవో పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి, తదితరులు ఉన్నారు.

## ఇకపై జరుగబోవు ఏ ఎన్నికలలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం .... వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 04 : రానున్న రోజుల్లో జరగబోవు ఎ ఎన్నికలోనైనా కూటమి అభ్యర్ది విజయం తధ్యం అని బాపట్ల నియోజకవర్గం శాసన సభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యలయంములో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు ఈ సందర్బంగా శాసన సభ్యులు వేగేశన నరెంద్రవర్మ మాట్లాడుతూ నూతన కృష్ణ - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ముందుగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు, బాపట్ల నియోజకవర్గం నుండి ఎన్డీఏ అభ్యర్థికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం అన్నబరోసా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రథసారథి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి సాధ్యం కానిది ఏదీ లేదని అన్నారు. అందుకు నిదర్శనం నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అన్నారు. ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలకు,మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వేగేశన నరేంద్ర వర్మ రాజు అనారు.



# అక్రమ ఫాం-7 దరఖాస్తులపై విచారణకు సిట్

- ప్రకాశం ఎస్పీ నేతృత్వంలో సాగనున్న దర్యాప్తు
- ఎమ్మెల్యే ఏలూరి కృషితో సిట్ బృందం ఏర్పాటు
- రాష్ట్రస్థాయిలో సంచలనం రేకెత్తిస్తున్న సిట్
- అక్రమాలకు పాల్పడిన వైసిపి నేతల వెన్నులో వణుకు





రాయల్ జర్నలిజం(పర్చూరు) మర్చి 04 : అక్రమ మార్గంలో...అధికార దాహంతో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, తటస్తుల ఓట్లు తొలగించేందుకు అప్పటి అధికార పక్షం వైసిపి చేసిన అక్రమ ఫాం-7 దరఖాస్తుల వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. ప్రకాశం జిల్లా ఎస్పీఆర్.దామోదర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ సీఎస్ కె విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్ డిఎస్పి అరవింద్ ను సభ్యుడుగాను మరో అధికారిని సభ్యుడుగా నియమించుకుని వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్ కు పోలీస్ స్టేషన్ హెూదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం సిఐడి డీజీపీ నియంత్రణలో పనిచేయనుంది. అలాగే సిట్ బృందానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని బాపట్ల జిల్లా ఎస్పీ ని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సిట్ బృందం దర్యాప్తు పురోగతిని ఈసీకి దర్యాప్తులో భాగంగా సిట్ ఎవరినైనా విచారించి, అరెస్టు చేయవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ఎమ్మెల్యే ఏలూరి పోరాటం...**

పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ మార్గంలో 24 వేలకు పైగా ఓట్లు తొలగించేందుకు వైసీపీ నేతలు,కార్యకర్తలు ఫాం-7 దరఖాస్తులు చేయించిన వ్యవహారం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఎమ్మెల్యే ఏలూరి పెద్ద ఎత్తున పోరాటం చేశారు. ఎన్నికల కమిషనర్ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అర్హులైన ఓటర్లను అన్యాయంగా తొలగిస్తున్నారని సాక్షాదారాలతో సహా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి న్యాయపోరాటానికి దిగారు. అధికార యంత్రాంగం మొత్తం అధికార పక్షానికి కొమ్ముకాస్తుందని, సాక్షాలతో సహా నిరూపించి పలువురు అధికారులను సస్పెండ్ అయ్యేలా చేశారు. ఆది నుంచి స్పష్టమైన అవగాహనతో ఓటర్లను చైతన్యం చేస్తూ ఎక్కడికక్కడ అప్రమత్తం చేశారు. ఒక దశలో హైకోర్టును ఆశ్రయించి ప్రభుత్వంపై పోరాటం సాగించారు.

**సిట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి...**

వైకాపా అధికార దాహంతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు, మోసపూరిత సమాచారంతో ఓట్లను తొలగించేలా కుట్రలు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం ముందు ఉంచారు. అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని భీష్మించారు. పర్చూరు నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు కోసం గంపగుత్తగా ఫాం-7 దరఖాస్తులు చేశారని, 24 వేల ఓట్లను ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు హెూంమంత్రి అనిత, డిజిపి లను స్వయంగా కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫిర్యాదుతో స్పందించిన ప్రభుత్వం పర్చూరులో 24 వేల ఫాం-7 దరఖాస్తులు పెట్టడంపై సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పూర్తి విచారణాధికారాలను సిట్కు7 అప్పగించింది.

**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం....**

పర్చూరు నియోజకవర్గంలో 24 వేల ఓట్ల ను తొలగించేందుకు అప్పటి అధికార పక్షం పెద్దలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అయితే ఎమ్మెల్యే ఏలూరి వైసీపీ ప్రభుత్వ అక్రమాలను ఎండగడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఏలూరి పోరాటం సాగించారు. అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని , అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి ఫిర్యాదు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అధికార పక్షం షాప్ కిందనీరులా అధికార దాహంతో ఓట్లను తొలగిస్తుందని పేర్కొనడంతో అన్ని నియోజకవర్గాల్లో నేతలు అప్రమత్తమయ్యారు. దీంతో వైసిపి అక్రమాలకు అడ్డుకట్ట పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరి పోరాటపటిమను కొనియాడారు.

**కుట్రలను ఛేదించి అఖండ మెజారిటీ...**

వైసిపి నేతల పన్నాగాన్ని పసిగట్టిన ఎమ్మెల్యే ఏలూరి ప్రజలందరినీ చైతన్యం చేస్తూ న్యాయపోరాటం దిశగా అడుగులు వేశారు. అక్రమ ఓట్ల తొలగింపు వ్యవహారంలో అధికార పార్టీకి తొత్తులుగా మారిన పలువురు అధికారులను సస్పెండ్ చేసే వరకు ఉద్యమించారు. ఎన్ని ఇబ్బందులు గురిచేసిన ఎక్కడ వెనకడుగు వేయకుండా ప్రజలతో మమేకమవుతూ ప్రజలను చైతన్యం చేయడంలో ఎమ్మెల్యే ఏలూరి సఫలీకృతులయ్యారు. ఎమ్మెల్యే ఏలూరిపై నమ్మకం విశ్వాసం... ముందుచూపు... అభివృద్ధి .. సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే ఏలూరిపై చేసిన కుట్రలను తిప్పకొట్టి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారు.

**సిటీ ఏర్పాటుతో వైసిపి నేతల వెన్నులో వణుకు...**

రాష్ట్ర ప్రభుత్వం పర్చూరు నియోజకవర్గంలో ఫాం-7 దరఖాస్తుల అక్రమ వ్యవహారంపై సిట్ బృందం ఏర్పాటు చేయడంతో వైసిపి అక్రమార్కుల వెన్నులో వణుకు పుడుతుంది. ఫాం-7 దరఖాస్తులు చేసిన పలువురులో భయాందోళన మొదలైంది. అధికార మదంతో అక్రమార్కుల మాట విని నిజమైన ఓటర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించేందుకు దరఖాస్తులు చేశారు. త్వరలో అక్రమార్కులపై సీట్ పంజా విప్పనుంది.

# పరిక్షలు వ్రాయుటకు వచ్చే విద్యార్థులు మరియు సిబ్బందిని తప్ప వేరెవరినీ అనుమతించరాదు... అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 04 : బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో పిట్టలవానిపాలెం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖాజీపాలెంలోని డాక్టర్ డి.ఎస్. రాజు జూనియర్ కళాశాలలను మంగళవారం బాపట్ల అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలే శ్వర్ స్వయంగా తనిఖీ చేసి ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సర పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా అధికారులు పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులు పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందిని తప్ప ఇతరులను అనుమతించ వద్దని అధికారులకు తెలిపారు. ఎవరైనా పరీక్షా కేంద్రాల వద్ద అనుమనాస్పదంగా సంచరిస్తూ వుంటే వెంటనే వారిని విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాలల చుట్టుపక్కల ప్రాంతాలలో తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్ష ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామన్నారు. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రాల దగ్గరలో ఉన్న ఇంటర్నెట్ సెంటర్లను, జిరాక్స్ దుకాణాలను తెరవరాదని నిర్వహుకలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద చుట్టుపక్కల ఎవరు వేచి ఉండవద్దని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు చందోలు ఎస్సై ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలు తనిఖీ: జిల్లా విద్యాశాఖ అధికారి



రాయల్ జర్నలిజం, కుప్పం మార్చి 4 చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం లోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రా లను జిల్లా విద్యాశాఖ అధికారి సయ్యద్ మౌలా మంగళవారం తనిఖీ చేశారు. ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష జరిగిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ఆయన తెలిపారు. పరీక్షలు జరుగుతున్న తీరుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# "శ్రీ భగళాముఖి "అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 04 : పిట్టలవానిపాలెం మండలం చందోలులో గల "శ్రీ భగళాముఖి "అమ్మవారి దేవస్థానం ఎంతో ప్రాచుర్యం పొందిన దేవస్థానం కావడంతో మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అక్కడికి చేరుకుని భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆర్డీవో పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి, తదితరులు ఉన్నారు.



# జిల్లా పోలీసుల ఆద్వర్యం లో పాఠశాలలు, కళాశాలల్లో వక్తృత్వ పోటీలు....




రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 04 : "మహిళ సాధికార వారోత్సవాల్లో" భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా పోలీసులు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలతో జిల్లా పోలీసు శాఖ మార్చి 1వ తేదీ నుండి "మహిళా సాధికారత వారోత్సవాలను"జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. "మహిళా సాధికారత వారోత్సవాలలో" భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం, ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం, మహిళలకు సురక్షితంగా పనిచేసే ప్రదేశం- వేధింపులపై మౌనాన్ని వీడడం, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం-సవాళ్లు వాటి పరిష్కారాలు, మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర అనే అంశాల పై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయనున్నారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించడం, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం, అలాగే మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.



# అడవి జంతువుల వలన నష్టపోతున్న రైతన్నలు



రాయల్ జర్నలిజం, కుప్పం మార్చి 4 కుప్పం పట్టణంలోని అటవీ పరిసర ప్రాంతాలలో గల రైతులు నష్టపోతున్నట్టు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అటవీ ప్రాంత సమీప వ్యవసాయ పొలాలపై తరచూ అటవీ మృగాలు దాడులు చేస్తున్నాయని, వీటి వల్ల పంట నష్టం వాటిల్లి, రైతులు నష్టపోతున్నట్టు తెలిపారు. మంగళవారం ఆయన అటవీ శాఖ అధికారులతో కంగుంది గ్రామంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతన్నల కష్టాలను రైతు గ్రామాలలోని రైతుల పంట భూములపై అటవీ మృగాల దాడులను నివారించడానికి చర్యలు చేపట్టాలని అటవీశాఖ అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారి భరణి, సంబంధిత అధికారులు, స్థానిక టిడిపి నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఉందా.. 18 ఏళ్లు నిండిన మహిళలకు భారీ శుభవార్త..



హైదరాబాద్: ఉపాధి అవకాశాలు లేక చాలా మంది యువత ఇబ్బందులకు గురవుతున్నారు. చదువుకున్న చదువుకు తగిన స్కిల్స్ లేకపోవడంతో ఇంటి దగ్గరే ఖాళీగా ఉంటున్నారు యువతీ యువకులు. అలాంటి గ్రామీణ యువతకు మంచి అవకాశం అని చెప్పవచ్చు. స్వయం ఉపాధి వైపు మళ్లించే ప్రయత్నంలో భాగంగా ఎస్బీఐ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ప్రస్తుతం చాలా మంది చదివిన చదువుకు.. చేసే పనికి సంబంధం లేకుండా ఉంటుంది. ఏదో ఒక జాబ్ చేస్తే చాలులే అనే ధోరణిలో ఉన్నారు. బీటెక్ చేసిన వాళ్లు నాన్ ఐటీ ఉద్యోగాలు చేస్తుంటే.. డిగ్రీ చేసిన వారు సాఫ్ట్ వేర్ ఉద్యోగాల్లో దూసుకుపోతున్నారు. సర్టిఫికేట్లు వస్తున్నాయి కానీ.. దానికి తగిన స్కిల్స్ లేక.. ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు చాలా మంది యువత. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించిన విషయం తెలిసిందే. దీనిలో ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా సర్టిఫికేట్ కోర్సులను అందిస్తారు. దీని ద్వారా ఉద్యోగాలు వస్తాయనేది ప్రభుత్వ ఆలోచన.వీటితో పాటు.. ఆయా జిల్లాలోని ఉపాధి కార్యాలయాలు కూడా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. స్కిల్స్ లేని నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తున్నాయి. ఇలా ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు గ్రామీణ అభివృద్ధి శాఖ ముందుకు వచ్చింది. వారిని ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్య శిక్షణను అందించి వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతోంది. హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలం సాంస్కృతి విహార్ లో ఉన్నటువంటి ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిరుద్యోగులకు శిక్షణ అందించేందుకు ముందుకు వచ్చింది. జీవితంలో స్థిరపడాలంటే.. ఉద్యోగం ఒక్కటి ఉంటే చాలదు.. స్వయం ఉపాధి అవకాశాల ద్వారా కూడా జీవితంలో స్థిరపడవచ్చు. ఇలా సొంతంగా ఏదైనా బిజినెస్ చేయాలనుకునే వారికి ఈ అవకాశం ఎంతో దోహదపడు తుంది.వీరికి అర్హులుగా నిరుద్యోగ మహిళలు అని సంస్థ డైరెక్టర్ భాస్కర్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. జర్దోషి మగ్గం వర్క్, టైలరింగ్, బ్యూటీ పార్లర్ వంటి వాటిపై 30 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. వీటికి మహిళల యొక్క వయసు 18 నుంచి 45 ఏళ్ల లోపు ఉండాలని పేర్కొన్నారు. వీటికి ఒక్క హనుమకొండ జిల్లా నిరుద్యోగులే కాకుండా.. ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు కూడా అర్హులుగా పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో సంస్థ కార్యాలయంలో తమ పేర్లను మర్చి 5వ తేదీలోపు సాంస్కృతిక విహార్ టిటిడిసిలో నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలను సంస్థ కార్యాల యంలో అడిగి తెలుసుకోవాలని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఉద్యోగం చేసే స్థాయి నుంచి నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లొచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చంద్రన్న పార్టీ వ్యక్తిగత పోకడలు మార్చుకోవాలి.... మేకల ప్రసాద్

రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 04 : పేదల విముక్తి పోరాటానికి నాయకత్వం వహించే నాయకుల్ని హత్య చేయడం విప్లవోద్యమం కు ద్రోహం చేయడం తప్ప మరొకటి కాదని అఖిలభారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ మేకల ప్రసాద్ అన్నారు. మంగళవారం బాపట్లలోని డ్రైవర్స్ కాలనీలో ఎఐకెఎంఎస్ - (పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలోమేకల ప్రసాద్ మాట్లాడుతూ చంద్రన్న పార్టీ వ్యక్తిగత పోకడలతో అదిరింపులకు, బెదిరింపులకు దిగుతున్నారని ఈ పద్ధతి మానుకొని ప్రజా ఉద్యమ నిర్మాణానికి పోటీ పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. బాపట్లలో ఎక్స్ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీలో ప్రజలు, నాయకత్వం, చంద్రన్న నాయకత్వాన్ని ధిక్కరిస్తే నాదెండ్ల బ్రహ్మయ్యకు పట్టిన గతే ప్రసాద్కు పడుతుందని కాలనీలో సమావేశాలు జరిపి హెచ్చరించడంపై విప్లవ నీతిని(నిబంధన వలినీ) ఉల్లంఘించడం తప్ప మరొకటి కాదన్నారు .చంద్రన్న విప్లవ విధానాలను




విడిచిపెట్టి ఆర్థిక నేరాలు, భూపంచాయతీలు, భూమి కొనుగోలు, హత్యలు తదితర వివాదాల లో దూరి క్యాడర్ని దూర్చి పార్టీ ప్రతిష్టను ప్రజలు ప్రజాస్వామ్యక వాదుల లో వివిధ విప్లవ పార్టీలలో దిగదారుచారని అన్నారు. కనుకనే చంద్రన్న నాయకత్వం లో న్యూ డెమొక్రసీ పార్టీ శ్రేణులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు చంద్రన్నని విడిచి మాతృ సంస్థ అయిన సిపిఐఎంఎల్ న్యూమొక్రసీ పార్టీతో చర్చలు జరిపి ఐక్యమయ్యారని అన్నారు . ఈ . అక్కసుతోనే ఎక్స్ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీలోని ఒక టీం గా ప్రవేశించి కాలనీ నివాసుల తో సమావేశాలు జరిపి అప్రజాస్వామిక చర్యలకు (బెదిరింపులకు) పాల్పడుతు న్నారని అన్నారు. మా ఇంటికి వచ్చి (మేకల ప్రసాద్) బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రజలు ,ప్రజాస్వామిక వాదులు ,విప్లవ శ్రేణులు, ఖండించాలని కోరారు. పిఓడబ్ల్యు బాపట్లమండల అధ్యక్షులు కొండా అన్నమ్మా, బాపట్లడివిజన్ కార్యదర్శి మువ్వల పల్లవి, హాఫీ నాయకులు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంచలన నిర్ణయం తీసుకున్న ఆర్టీసీ.. డ్రైవర్లుగా వీరికి అవకాశం..




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన విషయం తెలిసిందే. దీంతో మహిళల ఆక్యుపెన్సీ పెరగగా.. బస్సుల సంఖ్యను కూడా ప్రభుత్వం పెంచింది. అయితే పెంచిన బస్సులకు తగిన ఆర్టీసీ డ్రైవర్లు మాత్రం లేరు. అందుకే వారిని నియమించేందుకు నిర్ణయం తీసుకుంది. కానీ ఈ సారి నిబంధనలు మార్చుతూ.. ప్రకటన విడుదల చేసింది. వాటికి సంబంధించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు నియామకాల విషయంలో లేని కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చింది. మహాలక్ష్మి పథకం అమలు తర్వాత బస్సుల్లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కాలంటే.. సీటు దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా చాలా మంది మహిళలు ఉచిత ప్రయాణం కనుక.. నిల్చొనే ప్రయాణిస్తున్నారు. అయితే.. ప్రస్తుతం బస్సులు తగినన్ని అందుబాటులో ఉన్నా.. డ్రైవర్ల కొరత మాత్రం వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండటంతో.. కొత్త డ్రైవర్ల నియామకానికి ముందుకొచ్చింది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ. ఈసారి కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్లను నియమించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ విధానం ప్రస్తుతం కరీంనగర్ రీజియన్ పరిధిలో చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు.ఇప్పటికే జిల్లాల్లోని ఉపాధి కార్యాలయాల ద్వారా అభ్యర్థుల వివరాలను సేకరించే ప్రక్రియ మొదలైంది. గతంలో ఆర్టీసీ డిపోలలో బస్సులను నిలిపేందుకు.. తగిన ప్రదేశాలకు తరలించేందుకు మాత్రమే ఔట్‌సోర్సింగ్ విధానంలో డ్రైవర్లను ఉపయోగించేవారు. కానీ.. ఈసారి మాత్రం వారితో ప్రత్యక్షంగా బస్సులను నడిపించేందుకు ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. మొత్తం 100 పోస్టులు ఒప్పంద, ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని అంచనా వేస్తున్నారు. అభ్యర్థులు 22 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలి. భారీ వాహనాల డ్రైవింగ్‌లో కనీసం 18 నెలల అనుభవం కూడా ఉండాలని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే డ్రైవర్ గా నియామకం అయ్యే వ్యక్తి యొక్క ఎత్తును కూడా పరిగణలోకి తీసుకుంటారు. వారి యొక్క ఎత్తు 160 సెం.మీ.లకు తగ్గకుండా ఉండాలన్నారు. స్థానిక భాషలో చదవడం, రాయడం వచ్చి ఉండాలని పేర్కొన్నారు.ఆర్టీసీ నియామక కమిటీ అభ్యర్థుల ధ్రువపత్రాలు, లైసెన్స్‌లు పరిశీలించడంతో పాటు.. డ్రైవింగ్ నైపుణ్యాన్ని పరీక్షించి తుది ఎంపిక చేస్తుంది. ఎంపికైన అభ్యర్థులకు రెండు వారాల శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణలోనే ప్రతీ అంశంపై అవగాహన కల్పిస్తారు. ఇక ఎంపికైన డ్రైవర్లకు గౌరవ వేతనం కింద రూ.22,415 అందిస్తారు. డ్యూటీ బత్తా కింద ప్రతీ రోజు రూ.100 అదనంగా ఇస్తారు. జిల్లా ఉపాధి కార్యాలయాల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తామని.. అక్కడ దొరకని పక్షాన ఏజెన్సీల ద్వారా సిబ్బందిని నియమించనున్నారు. ఈ నియామక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కరీంనగర్ రీజియన్ ఆర్టీసీ అధికారులు తెలిపారు. అభ్యర్థులు నేరుగా అధికారిక ప్రక్రియ ద్వారా మాత్రమే ఎంపికవుతారని స్పష్టం చేశారు.

# టీటీడీ తరపున ఒంటిమిట్ట రామయ్యకు ఖరీదైన కానుక.. ఆ బంగారం విలువ ఎంతో తెలుసా!

అమరావతి : ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయ బాధ్యతల్ని టీటీడీ చూస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఒంటిమిట్ట ఆలయం జీర్ణోద్ధరణ పనులు రే.57.43 లక్షలతో జరుగుతున్నాయి. ఈ క్రమంలో టీటీడీ రామయ్యకు ఖరీదైన కానుకను అందించింది. ఆలయ విమాన గోపురంపై రాగి కలశం స్థానంలో బంగారంతో కలశం చేయించారు. ఈ మేరకు కలశాన్ని ఆలయానికి తీసుకొచ్చారు. అక్కడ కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఒంటిమిట్ట ఆలయానికి బంగారు కలశం

ఒంటిమిట్ట కోదండ రామయ్యకు టీటీడీ తరఫున ఖరీదైన కానుక అందింది. తిరుపతిలో ప్రత్యేకంగా తయారు చేయించిన స్వర్ణ కలశం ఒంటిమిట్ట కోదండ రామాలయానికి చేరింది. టీటీడీ అధికారులు బంగారు కలశాన్ని ఆలయానికి తీసుకొచ్చారు. ఒంటిమిట్ట రాములోరి క్షేత్రంలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో రూ.57.43 లక్షలతో జీర్ణోద్ధరణ పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే ఆలయ విమాన గోపురంపై రాగి కలశం స్థానంలో బంగారంతో ఏర్పాటు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు టీటీడీ ప్రత్యేకంగా కలశాన్ని తయారు చేయించింది.. మొత్తం రూ.43 లక్షలతో బంగారంతో తాపడం చేయించారు. ఈ కలశానికి సంబంధించిన పర్యవేక్ష కుడు హనుమంతయ్య ఆధ్వర్యంలో ఒంటిమిట్టకు తరలించారు. తూర్పు గోపురం ముంగిట్లో అర్చకుల ఆధ్వర్యంలో బంగారు కలశానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన తర్వాత వేదపండి తుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయం లోకి తీసుకొచ్చారు. ఈ నెల 9న మహాకుంభాభిషేకం సంద ర్భంగా విమాన గోపురంపై స్వర్ణ కలశాన్ని ప్రతిష్ఠ చేయనున్నట్లు ఆలయ పండితులు తెలిపారు.

శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

కాకినాడ జిల్లా పిఠాపురం శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో మార్చి 10 నుండి 14వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. మార్చి 9న సాయం త్రం 6 గంటలకు మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహి స్తారు. మార్చి 10న ఉదయం 10.10 నుండి 10.30 గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. మార్చి 11న సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వర కు శ్రీవారి గరుడ వాహన సేవ జరుగనుంది.మార్చి 11, 12 , 13వ తేదీలలో ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా జరుగనుంది. మార్చి 12, 13వ తేదీల్లో సాయంత్రం 6 నుండి రాత్రి 7 గం టల వరకు ఊంజల్‌సేవ చేపడతారు. మార్చి 14న ఉదయం 10.10 నుండి 10.30 గంటల వరకు చక్రస్నానం, సాయ ంత్రం 5 గంటలకు ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. మార్చి 15న సాయంత్రం 5.30 గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు.

# ఏపీ ఇంటర్ విద్యార్థులకు నిరాశ.. వేసవి సెలవులు తగ్గింపు..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు వేసవి సెలవులను తగ్గించాలని నిర్ణయించింది. ఏప్రిల్ 23 నుండి జూన్ 1 వరకు మొత్తం 39 రోజులు మాత్రమే సెలవులు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయం చాలా మంది విద్యార్థులను నిరాశపరిచింది. ఎందుకంటే వారు తమ పరీక్షల తర్వాత సెలవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఏపీ ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుండి మార్చి 19 వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుండి మార్చి 20 వరకు నిర్వహిస్తారు. తదుపరి సంవత్సరం తరగతులు ఏప్రిల్ 1న పరీక్షల తర్వాత మధ్యలో చిన్న విరామంతో ప్రారంభమవుతాయి.గతంలో విద్యార్థులకు వేసవిలో ఎక్కువ సెలవులు ఉండేవి. ఇది సాధారణంగా పరీక్షల తర్వాత ప్రారంభమై మే చివరి వరకు కొనసాగుతుంది. కానీ ఈ సంవత్సరం విద్యార్థులు తమ సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయగలిగేలా సెలవుల సమయాన్ని తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది.వేసవి సెలవులను తగ్గించడం కూడా రాష్ట్రంలో జబీూజు నమూనాను ప్రవేశపెట్టాలనే ప్రభుత్వ వ్యూహంలో ఒక భాగం. వచ్చే విద్యా సంవత్సరం నుండి మొదటి సంవత్సరం తరగతులతో పాటు రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతులు కూడా ఏప్రిల్ 1న ప్రారంభమవుతాయి.రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఇది చాలా మంది విద్యార్థులను నిరాశకు గురిచేసింది. వేసవి సెలవులు తక్కువగా ఉండటంతో విద్యార్థులు తమ ప్రణాళికలను మార్చుకుని తమకు లభించే తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# తెలంగాణ ప్రజలకు అలర్ట్.. జాగ్రత్తగా ఉండండి, హెచ్చరికలు జారీ



హైదరాబాద్: తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. మాడు పగిలే ఎండలు రాష్ట్ర ప్రజల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సూర్యుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మార్చి చివరి వారం నుంచి ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉంటుందని.. ఏప్రిల్, మే నెలల్లో అయితే నిప్పుల కుంపటే అని వాతావారణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మధ్యాహ్నం సమయంలో అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని సూచిస్తున్నారు.తెలంగాణలో గతకొన్ని రోజులుగా సూర్యుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. గతేడాదికి భిన్నంగా ఈసారి ఫిబ్రవరి మొదటి వారం నుంచే రికార్డు స్థాయిలో ఎండల తీవ్రత పెరిగింది. ఫిబ్రవరి ఫస్ట్ వీక్‌లోనే చాలా ప్రాంతాల్లో 33 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 8 గంటల తర్వాత కాలు బయట పెట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్‌తో పాటు రాష్టర్ంలోని పలు ప్రధాన నగరాల్లోని రోడ్లు జనాలు, వాహనదారులు లేక నిర్మానుష్యంగా మారుతున్నాయి.రానున్న రోజుల్లో భానుడి కష్టాలు తప్పవని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మార్చి చివరి రెండు వారాల నుంచి నిప్పుల వర్షం కురుస్తుందన్నారు. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. తెలంగాణ నిప్పుల కుంపటిగా మారటం ఖాయమని హెచ్చరిస్తున్నారు. 38-40 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంటున్నారు. ఇక ఏప్రిల్, మే నెలల్లో అయితే.. 44-46 డిగ్రీల సెంటిగ్రేడ్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 35 డిగ్రీల నుంచి 38.3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపారు. అత్యధికంగా జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో 38.3 డిగ్రీలు, కొత్తగూడెం, ఖమ్మం, భూపాలపల్లి, కామారెడ్డి, వనపర్తి ప్రాంతాల్లో 38.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు.

**జాగ్రత్తలు తీసుకోండి..**

ఎండలో బయటకు వెళ్లకపోవటమే మంచిది. వెళ్లాల్సి వస్తే.. నెత్తిన తోపి లేదా రుమాలు కట్టుకోండి.ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.వదులుగా ఉండే తెల్లని కాటన్ దుస్తులు ధరించటం మంచిది.తరుచుగా నీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటివి తీసుకోవాలి. వడబెబ్బకు గురి కాకుండా చల్లని ప్రదేశాల్లో ఉండాలి.బాలింతలు, చిన్నపిల్లలు, వృద్దులు ఎండ ఎక్కువుగా ఉన్నపుడు బయట తిరగరాదు.శరీరాన్ని డీహైడ్రేటెడ్ చేసే వేపుళ్లు, ఆల్కహాల్, టీ, కాఫీ వంటి వాటికి దూరంగా ఉండాలి.

# విడదల రజనీ ఉక్కిరి బిక్కిరి - తాజా నిర్ణయంతో, నో ఛాన్స్..!

అమరావతి :మాజీ మంత్రి విడదల రజనీకి ఉచ్చు బిగుస్తోంది. వైసీపీ హయాంలో అవినీతి.. అక్రమాలకు పాల్పడిన వారి పైన కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరి పైన వరుసగా ఫోకస్ చేస్తోంది. వైసీపీ నేతలు వరుసగా జైళ్లకు వెళ్తున్నారు. ఇక, మంత్రిగా ఉన్న సమయంలో విడదల రజనీ ఒక స్టోన్ క్రషర్ యజమానులను బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రజనీ పైన విచారణ కోసం ఏసీబీ తాజాగా గవర్నర్ కు లేఖ రాసింది. ఇదే ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారి జాషువా విచారణకు సీఎస్ అనుమతి లభించింది.

చిక్కుల్లో రజనీ : మాజీ మంత్రి విడదల రజనీ పైన ఏసీబీ కీలక నిర్ణయం తీసుకుంది. విచారణకు అనుమతి కోరుతూ గవర్నర్ కు లేఖ రాసింది. మంత్రిగా ఉన్న సమయంలో విడదల రజనీ,ఐపీఎస్ అధికారి జాషువాతో కలిసి తమను బెదిరించారంటూ స్టోన్ క్రషర్ యజమానులు ఫిర్యాదు చేసారు. ఈ కేసులో ఈ ఇద్దరి విచారణకు ఏసీబీ పట్టుదలగా ఉంది. యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలుచేశారన్న ఆరోపణలతో వారిద్దరిపై కేసు నమోదు చేసేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఇందులో జాషువాపై విచారణ



చేపట్టేందుకు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం ఏసీబీ తాజాగా సీఎస్ అనుమతి తీసుకుంది. ఇప్పుడు విడదల రజనీ విచారణకు అనుమతించాలని ఏపీ గవర్నర్ కు లేఖ రాసింది.

గవర్నర్ అనుమతి కోసం : ప్రభుత్వం తాజాగా గవర్నర్ కు రాసిన లేఖ పైన ఒకటి, రెండు రోజుల్లో ఆమోదం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఆమోదం రాగానే వారిద్దరిపై కేసు నమోదు చేసేందుకు రంగం సిద్దమైంది. ఇప్పటికే ఈ ఆరోపణల పైన ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. విడదల రజనీ, ఐపీఎస్ జాషువాలు రూ.5కోట్లు డిమాండు చేసి.. రూ.2.20 కోట్లు వసూలు చేశారని.. అందులో రజినికి రూ.2 కోట్లు, జాషువాకు రూ.10 లక్షలు, రజిని పీఏకు రూ.10 లక్షలు చెల్లించారని విజిలెన్స్ తేల్చింది. ఈ నివేదిక ఆధారంగా ఏసీబీ విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశించింది.

బిగుస్తున్న ఉచ్చు : కాగా, హైకోర్టులో ఇటీవలే విడదల రజనీకి ఊరట దక్కింది. వేధింపుల కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. విడదల రజినితోపాటు ఆమె పీఏలపై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ చిలకలూరిపేట పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఇప్పుడు గవర్నర్ నుంచి ఆమోదం లభిస్తే ఏసీబీ మాజీ మంత్రి రజనీ విషయంలో తీసుకునే నిర్ణయాలు రాజకీయంగానూ ఉత్కంఠ పెంచుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదంటూ ఇప్పటికే సీఎం చంద్రబాబు పదే పదే చెబుతూ వచ్చారు. చట్టం ప్రకారమే వారి పైన చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. ఇక, ఇప్పుడు విడదల రజనీ వ్యవహారంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# వైసీపీని బొత్స ఇరకాటంలోకి నెట్టారా ? జగన్ నిర్ణయంపై ఉత్కంఠ !



అమరావతి : ఏపీలో గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి, అసెంబ్లీని జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు బాయ్ కాట్ చేసేసిన నేపథ్యంలో మండలిలో విపక్ష నేతగా ఉన్న బొత్స సత్యనారాయణే అసెంబ్లీ సమావేశాల్ని లీడ్ చేస్తున్నారు. గతంలో మంత్రిగా, ఎంపీగా చేసిన అనుభవం ఉన్న బొత్స సత్యనారాయణ వైపే ఇప్పుడు వైసీపీ చూస్తోంది. ఇలాంటి కీలక సమయంలో ఆయన నిన్న మండలిలో ఏపీ రాజధానిపై చేసిన వ్యాఖ్యలు మాత్రం పార్టీని ఇరకాటంలోకి నెట్టాయి.గతంలో వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని, ఇప్పుడు తమ పార్టీ దీనిపై పునరాలోచన చేస్తుందని బొత్స సత్యనారాయణ చేసిన ప్రకటన అధికార కూటమిలో సంతోషం నింపగా.. ఆయన సొంత పార్టీలో మాత్రం అసంతృప్తి రేపినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ రాజధానులపై ఎప్పుడూ మాట్లాడలేదు. అలాగే తమ పార్టీ విధానమైన మూడు రాజధానుల నుంచి వెనక్కి తగ్గినట్లు కానీ, కొనసాగిస్తున్నట్లు కానీ ఎప్పుడూ చెప్పలేదు. పూర్తిగా మౌనాన్నే ఆశ్రయిస్తోంది. ఇలాంటి సమయంలో బొత్స చేసిన వ్యాఖ్యలు పార్టీలో కాకరేపాయి.వైసీపీ హయాంలో మూడు రాజధానుల విధానాన్ని తెరపైకి తెచ్చినా అమరావతి రైతులతో పాటు కూటమి పార్టీల వ్యతిరేకతతో న్యాయవివాదాలు తలెత్తాయి. అవి ఇప్పటికీ కోర్టుల్లో పెండింగ్ లోనే ఉన్నాయి. ఆలోపు ఎన్నికలు జరగడం, అమరావతి రాజధానికి మద్దతుగా నిలిచిన కూటమి పార్టీలకు ప్రజలు ఎన్నికల్లో అనుకూల తీర్పు ఇవ్వడం జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో వైసీపీ నిర్ణయానికి ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. దీంతో సైలెంట్ అయిపోయిన వైసీపీ.. వచ్చే ఎన్నికల నాటికి దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటే సరిపోతుందని భావించింది. కానీ బొత్స ఇప్పుడు సందర్భం లేకపోయినా తేనెతుట్టె కదిపారన్న చర్చ జరుగుతోంది.మండలిలో బొత్స వ్యాఖ్యల నేపథ్యంలో ఇప్పుడు జగన్ తమ పార్టీ వైసీపీ తరపున రాజధానుల విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోక తప్పని పరిస్థితి ఎదురవుతోంది. మూడు రాజధానుల విధానం మారలేదని చెబితే ప్రజా తీర్పుకు వ్యతిరేకమన్న ప్రచారం ఖాయం. అలాగని అమరావతిని సమర్దిస్తే కూటమి పార్టీల విధానం కరెక్టే అని ఒప్పుకున్నట్లు అవుతుంది. దీంతో జగన్ రాజధానుల విషయంలో వైసీపీ విధానంపై ఏ నిర్ణయం ప్రకటిస్తారన్న ఉత్కంఠ నెలకొంది.

# ప్రయాగ్‌రాజ్‌లో నేత్ర కుంభ్ సేవలు అనిర్వచనీయం.. లక్షలాది మందికి ఉచిత కంటి పరీక్షలు

న్యూఢిల్లీ : నభూతో నభవిష్యత్.. కనీవినీ ఎరుగని అపూర్వ వేడుక.. పులకించిన ఆధ్యాత్మిక ప్రపంచం.. ఇవన్నీ చిన్నమాటలే అవుతాయి. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా ప్రాశస్త్యాన్ని, కొల్లగొట్టిన రికార్డుల్ని, నిర్వహణా విశేషాల్ని, ఆధ్యాత్మిక లోకానికి దొరికిన అనుభూతి. దాంతో పాటు భావితరాలకు అందించిన సందేశాన్ని వర్ణించడానికి నిజంగానే ఏ ఉపమానాలూ సరిపోవు. మళ్లీ 144 ఏళ్ల తరువాత రాబోయే తదుపరి మహా కుంభమేళాకు ప్రపంచం ఏ రూపు సంతరించుకుంటుందో తెలీదు. అందుకే.. ఈ ఏడాది జరిగిన ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా ఈ తరం చేసుకున్న ఒక మహా అదృష్టం.సూర్యోదయంతో మొదలై సూర్యాస్తమయం వరకు.. మళ్లీ అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము దాకా పగలు, రేయికి నడుమ విభజన రేఖ చెరిగిపోయినట్టు.. భక్తుల పుణ్యస్నానాలతో నిరంతర ఆధ్యాత్మిక సందడితో అలరారింది ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీసంగమం. జనవరి 13న సంక్రాంతి పర్వదినాన పుష్య పూర్ణిమకు మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26న మహాశివరాత్రి దాకా.. నెలన్నర పాటు సాగిన జగత్ జాతర ఇది. మహాకుంభంగా మాత్రమే కాకుండా సేవకు కూడా సంబంధించినదిగా మారింది. సనాతన ధర్మంలో ముఖ్యమైన అంశమైన సేవా కార్యాన్ని సాక్షం అనే సామాజిక సేవా సంస్థ ఇక్కడ పూర్తి భక్తితో నిర్వహించారు.ముఖ్యంగా దృష్టి లోపం ఉన్నవారికి సేవ చేయడం, సహాయం చేయడం కోసం, ప్రయాగ్‌రాజ్‌లోని గంగా నది ఒడ్డున నాగవాసుకి సమీపంలోని సెక్టార్ 5లో దాదాపు 10 ఎకరాల్లో నేత్ర కుంభ్ అనే సేవా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేత్ర కుంభ్ ద్వారా లక్షలాది మందికి ఉచిత కంటి పరీక్షలు, మందులు, కళ్ళద్దాల పంపిణీ చేశారు. దీంతో పాటు, కంటి ఆపరేషన్లకు ఉచిత ఏర్పాటు కూడా చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 216 ఆసుపత్రులు నేత్ర కుంభ్ తో అనుసంధానించారు. రిఫెరల్ ద్వారా, రోగులు ఈ ఆసుపత్రులలో ఉచిత ఆపరేషన్లు చేసుకోవచ్చు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళాలో నేత్ర కుంభమేళా జనవరి 5 నుండి ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు కొనసాగింది. ఆర్‌ఎస్‌ఎస్ సహకారంతో, సాక్షం నాయకత్వంలో అనేక సామాజిక, సేవా సంస్థల సహకారంతో ఉచిత కంటి సేవా శిబిరాన్ని



నిర్వహించారు. కాగా, సాక్షం సేవా సంస్థాన్ సేవలను ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ ప్రశంసించారు.దృష్టి లోపం ఉన్నవారికి సహాయం చేయాలనే లక్ష్యంతో సాక్షం సేవా సంస్థాన్ నాయకత్వంలో నిర్వహించడం జరిగింది. నేత్ర కుంభ్, పెద్ద ఎత్తున ఉచిత కంటి పరీక్షలు, ఇతర సేవలను అందించారు. నేత్ర కుంభ్ జనరల్ మేనేజర్ సత్యవిజయ్ సింగ్ ప్రకారం, మూడు లక్షల మందికి పైగా ప్రజలకు ఉచితంగా మందులు, కళ్ళజోడు పంపిణీ చేయడమే నేత్ర కుంభ్ లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, 5 లక్షల మందికి పైగా ప్రజలకు, 50 వేల మంది %బ్రాణ% లకు కంటి పరీక్షలు నిర్వహించారు. అయితే 2 లక్షల 37 వేల 964 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, లక్షా 63 వేల 652 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. ఉచిత కంటి పరీక్షలు, కళ్ళద్దాలు, మందుల పంపిణీతో పాటు, నేత్ర కుంభ్ ద్వారా ప్రజలు నేత్రదానం చేయమని ప్రోత్సహిస్తున్నారు.సాక్షం సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో 'జీవించి ఉండగా రక్తదానం చేయండి, వెళ్లేటప్పుడు కళ్ళు దానం చేయండి' అనే మంత్రంతో, ప్రజలకు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించే ప్రయత్నం జరుగుతోంది. నేత్రదానం గురించి ప్రజల్లో ఉన్న అనేక అపోహల కారణంగా ప్రారంభ దశలో ఈ పని కొంచెం కష్టంగా ఉండేది. కానీ క్రమంగా ఎక్కువ మంది ముందుకు వస్తున్నారు. నేత్ర కుంభ్ కు చేరుకున్న ప్రజలు తమ నేత్రాలను దానం చేయాలనే కోరికను వ్యక్తం చేసినట్లు నిర్వహకులు తెలిపారు.దేశవ్యాప్తంగా ఉన్న 22 నుండి 23 సామాజిక సేవా సంస్థల మద్దతుతో ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థ సాక్షం నాయకత్వంలో మహా కుంభ్‌లో నేత్ర కుంభ్ నిర్వహించింది. రజ్జు భయ్యా సేవా న్యాస్, భావురావ్ దేవరస్ సేవా న్యాస్, ది హన్స్ ఫౌండేషన్, స్వామి వివేకానంద, హెల్త్ మిషన్ సొసైటీ, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ మరియు రాష్ట్రీయ సేవా భారతి, శ్రీ రాంచోర్‌దాస్ ఛారిటబుల్ హాస్పిటల్ (రాజ్‌కోట్, గుజరాత్) సంయుక్త సహకారంతో ప్రయాగ్‌రాజ్‌లో మెగా సేవా శిబిరం నేత్ర కుంభ్ నిర్వహించారు.దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులను నేత్ర కుంభ్ తో సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ చొరవ తీసుకుంది. ఆర్మీ హాస్పిటల్, ఎయిమ్స్, శంకర్ నేత్రాలయ వంటి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఆసుపత్రుల నుండి స్పెషలిస్ట్ వైద్యులు నేత్ర కుంభ్‌లో తమ సేవలను అందించారు. నేత్ర కుంభ్ లో స్వచ్ఛంద సేవకులుగా సేవ చేయడానికి దేశం నలుమూలల నుండి ప్రజలు ముందుకు వచ్చారు. కొందరు 5 రోజులు, కొందరు 15 రోజులపాటు స్వచ్ఛందంగా పనిచేశారు. నేత్ర కుంభ్‌లో పనిచేస్తున్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, వాలంటీర్లందరికీ ఉచిత వసతి, ఆహారం ఏర్పాట్లు చేశారు.

**నేత్ర కుంభ్ ఎలా ప్రారంభమైంది?**

దృష్టి లోపం ఉన్నవారికి సేవ చేయడానికి ఒక చిన్న ప్రయత్నంగా నేత్ర కుంభ్ మొదటిసారిగా 2019 లో అర్ధ కుంభ్ సమయంలో ప్రారంభించారు. ఆ సమయంలో 2.5 లక్షలకు పైగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. 1.25 లక్షల మందికి ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. దీని తరువాత, కుంభమేళా ఎక్కడ జరిగినా ఈ పని జరిగేది. కోవిడ్ కారణంగా, హరిద్వార్‌లో నేత్ర కుంభ్ కింద పనులు లక్ష్యం ప్రకారం పూర్తి చేయలేకపోయాయి. కానీ ఈసారి ఉత్సాహం పెరిగింది. 2025 లో 5 లక్షలకు పైగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడం, 3 లక్షలకు పైగా ఉచిత కళ్ళజోడు పంపిణీ చేయడం, 50 వేల మందికి %బ్రాణ% సేవలను అందించడం లక్ష్యంగా మహా కుంభ్‌లో నేత్ర కుంభ్ నిర్వహించారు.

# Supreme Court: Calling Someone 'Miyan-Tiyan', 'Pakistani' In Poor Taste But Not Religious Offence

The Supreme Court has ruled that referring to a man as "Miyan-Tiyan" and "Pakistani" may be in poor taste but does not constitute an offence of hurting religious sentiments, reported LiveLaw.In discharging an individual from charges under Section 298 of the Indian Penal Code (uttering words with deliberate intent to wound religious feelings), the Court observed: "The appellant is accused of hurting the religious feelings of the informant by calling him 'Miyan-Tiyan' and 'Pakistani.' Undoubtedly, the statements made are in poor taste. However, it does not amount to hurting the religious sentiments of the informant."A bench comprising Justices B V Nagarathna and Satish Chandra Sharma was hearing an appeal against a Jharkhand High Court judgment, which had refused to discharge the appellant.The case originated from an FIR filed by an Urdu translator and acting clerk (Right to Information) in the Sub-Divisional Office, Chas.The complainant alleged that when he approached the appellant to provide information regarding an RTI application, the accused insulted him by making religious references and used criminal force to obstruct him from performing his official duties.Subsequently, charges were framed against the appellant under Sections 353, 298, and 504 of the IPC.However, the Supreme Court found that the complaint did not substantiate the offences. It noted that there was no evidence of assault or use of force to justify charges under Section 353 IPC. Additionally, the Court stated that the appellant could not be prosecuted under Section 504 IPC, as his actions did not amount to an act likely to provoke a breach of peace.Senior Advocate A Sirajudeen, along with advocates Arya Kumari, Divya Singhvi, Pardeep Gupta, Parinav Gupta, Mansi Gupta, and Vipin Gupta, represented the accused.For the State, Standing Counsel Vishnu Sharma, along with advocates Shiv Ram Sharma, Tulika Mukherjee, Venkat Narayan, and Beenu Sharma,

# Hilarious: Musk Reacts To Trump-Zelensky Meeting



.....It is already known that the White House in the United States recently witnessed one of the most significant and eventually hilarious conversations that happened between president, Donald Trump and Ukraine president Zelinsky.Incidentally, there are a series of mockeries and trolls on this incident for the last few days. It has now reached a point where Elon Musk who is an integral part of the top administration has himself reacted to a funny video in the context of this meeting.Going into the story, leading political satire, broadcast company, SNL recently shared a video, mocking the conversation between Trump and Zelinsky. This satirical video even feature Trump and Mike Myers in a comedy backdrop and it got the attention all over on social media.In the video, Musk is shown in a detrimental pattern as he is seen carrying a chain and shouting that he is going to fire people. This is in the context of the DOGE initiative that is being carried by mask under the Trump administration.However, this video appears to have agitated Musk and he had a serious reaction to the same as he said no comedy can be generated from pure fiction items that are spread in vehement hate campaigns. He was fairly straightforward while dismissing the narrative that was being carried through this video.What is this video was being carried extensively by anti-Trump group, Elon Musk appeared to be educated about this, and he had a serious reaction saying he did not find it one bit funny.

# BJP's New President To Be Named by March Last Week—Who Will It Be?



The Bharatiya Janata Party (BJP) is expected to appoint its next National President between Holi (March 14) and March 21. Speculation is rife that the announcement will be made before the Rashtriya Swayamsevak Sangh's (RSS) highest decision-making body, the Akhil Bharatiya Pratinidhi Sabha (ABPS), meets in Bengaluru from March 21 to 23.Following its victory in the Delhi Assembly elections, the BJP has intensified efforts to complete organisational elections in at least 50% of the states, a requirement under its constitution before electing a new National President. The saffron party has instructed the selected states to finish the process by March 14.

BJP Chief Who Will It Be

So far, organisational elections have been concluded in 12 out of the 18 states necessary to meet the 50% threshold. A senior BJP source told leading English Daily indicated that the party is racing against time to ensure elections are completed in the remaining six states within the next few days. "We are working on a war footing and expect to wrap up the process within a week," As reported by News18.This year's Akhil Bharatiya Pratinidhi Sabha carries additional significance as the RSS gears up for its 100th anniversary celebrations. A senior BJP leader, speaking on condition of anonymity, remarked, "Given the importance of this year's ABPS, the BJP would want its new President in place to ensure smooth coordination between the Sangh and the party."Organisational elections have already been held in Arunachal Pradesh, Chhattisgarh, Sikkim, Nagaland, Rajasthan, Assam, Chandigarh, Goa, Jammu & Kashmir, Ladakh, Meghalaya, and Lakshadweep. However, in states like West Bengal, the process has faced delays, particularly due to the RG Kar protest and uncertainty over the next state president after Sukanta Majumdar's elevation as a Union Minister.The Delhi elections also contributed to delays, with campaigning peaking in January. Additionally, the Mahakumbh, which ran from January 13 to February 26 in Prayagraj, kept BJP leaders occupied, limiting focus on organisational polls.As the party moves closer to finalizing its new leader, speculation is mounting over who will succeed J.P. Nadda as the 12th BJP President. Unlike Nadda, who first served as acting president in 2019 before being formally elected in 2020, the next leader will assume the role outright.With the BJP focusing on expanding its influence in southern India, there is a possibility that the new president could be from the region. Names under consideration include Union Coal and Mines Minister G. Kishan Reddy, a former BJP president of Andhra Pradesh, and Daggubati Purandeshwari, the BJP's current chief in the state. While Purandeshwari has the legacy of NT Rama Rao, her ties to TDP Chief N. Chandrababu Naidu could be a potential conflict of interest. Another contender from the South is Vanathi Srinivasan, the BJP Mahila Morcha President and MLA from Coimbatore.Beyond the southern contenders, names like Dharmendra Pradhan, Vinod Tawde, and Bhupender Yadav have been frequently mentioned due to their strong organisational skills and teamwork abilities.When asked about the likely successor, a BJP insider quipped, "We know as much as you do. In fact, we check TV or websites to see which names are being floated."

# Indian Delimitation: Further Insignificance For South India?




For many years, South Indian states have been more or less identifying themselves as a seperate entity altogether. These states have fundamental differences from the North Indian states at a cultural and political level. Statistically speaking, South Indian states have controlled their population through better education, healthcare, and development.However, this power dynamic and Parliamentary significance is going to be altered by the government of India with the upcoming delimitation process that is happening in the backgrou nd.Notably, considering that the South Indian states have a smaller population compared to North Indian states, they will get fewer additional seats in Parliament. On the other hand, North Indian states, where the population is much higher, will get a lot more seats.This essentially means that North India will have more Members of Parliament (MPs) and will have a bigger say in the central government. South India, despite its development, will have fewer MPs. Many people feel this is unfair because South Indian states followed population control policies, while North Indian states did not.In the past, leaders like Indira Gandhi and Atal Bihari Vajpayee decided to postpone delimitation to prevent this unfair situation. They believed that South Indian states should not be punished for controlling their population. So, they delayed the process for many years.Now, in 2026, this delay will end, and the current government is planning to go ahead with delimitation. If this happens, North Indian states like Uttar Pradesh and Bihar will get a large number of extra seats, while South Indian states like Tamil Nadu, Karnataka, and Kerala will get very few.Many South Indian leaders, including Tamil Nadu Chief Minister M.K. Stalin and Telangana Chief Minister Revanth Reddy, have strongly opposed this. They believe that South India is being treated unfairly and that people should protest against it.There is also concern that if North India gets too many extra seats, the central government will be controlled mainly by a few large states. This could mean that South India's needs and issues will be ignored in national politics.Many people in South India are now discussing what can be done to stop this process which is hugely detrimental for them. Some believe that all South Indian states should come together and raise their voices and express protest. Others feel that there should be a nationwide debate about whether population-based delimitation is truly fair for all parts of India.

# Emergency Declared as Wildfires Rage Across Carolinas and Georgia

On Sunday, due to the rapid spread of wildfires throughout the Carolinas and Georgia, which have already consumed thousands of acres, South Carolina Governor Henry McMaster announced an emergency declaration. The escalating situation has prompted evacuations and created hazardous driving conditions, particularly in the Myrtle Beach region. The National Weather Service in Wilmington has issued advisories urging motorists to exercise caution due to the reduced visibility from smoke. This crisis has been fueled by very low humidity and the absence of rainfall, which has dried out vegetation, making it more susceptible to catching fire. Strong winds have further exacerbated the situation by accelerating the spread of the flames.In Horry County, specifically near Myrtle Beach and the Carolina Forest area, a wildfire has ravaged 1600 acres of land and, as of Sunday night, was only 30 percent contained. This led to the evacuation of residents from eight neighborhoods, highlighting the severity of the wildfires' impact on local communities. The situation underscores the challenges faced by emergency services in controlling the fires and protecting affected areas.As the wildfires continue to rage,



nearly 5,400 acres have been burned, with a total of 170 fires reported. The combination of very low relative humidity and dry conditions due to a lack of rain has been a critical factor in the ignition and rapid spread of these fires. High winds have further complicated efforts to control the blazes, leading to widespread damage and the necessity for evacuations in the affected regions.The state of emergency declared by Governor McMaster is a response to the urgent need to address the wildfires' immediate dangers and to mobilize resources for firefighting efforts. This declaration also serves as a call to action for residents to stay informed and prepared for possible evacuations or other emergency measures. The situation in the Carolinas and Georgia remains fluid, with authorities closely monitoring the wildfires and working tirelessly to mitigate their impact.

# Tesla Owners Disguise Cars Amid Vandalism and Controversy




In recent events, Tesla owners have found themselves compelled to alter the appearance of their vehicles, adopting logos from other car manufacturers like Toyota, Mazda, Honda, and Audi. This drastic step stems from an urge to shield their cars from vandalism, a concern that has been growing among the Tesla community. This trend of disguising Teslas is not just about avoiding physical damage; it also reflects a deeper sense of dissatisfaction or embarrassment among some owners due to Elon Musk's controversial affiliations and actions, particularly his connections with far-right political factions and his involvement in the Trump administration's Government Efficiency Department.Previously, in January, following Elon Musk's contentious salute, numerous Tesla owners expressed their regret by attaching stickers to their vehicles stating, 'Bought this before Elon went crazy'. This sentiment has evolved into more drastic measures with Tesla owners now going to lengths to camouflage their cars as different brands. Social media platforms have been abuzz with images showcasing these disguised Teslas, highlighting the extent to which owners are going to avoid recognition.The phenomenon of Tesla rebranding serves as a stark indicator of the current social and political climate's impact on consumer behavior and brand perception. While some view this act of disguising Teslas as a practical solution to prevent vandalism, others perceive it as a sign of embarrassment or disassociation from the brand's increasingly controversial image.A series of incidents involving damage to Teslas has only heightened the apprehension among owners. This fear of vandalism has prompted a peculiar trend where Teslas no longer bear their original insignia, but instead, sport logos of other well-known car brands.Conclusively, the transformation of Teslas into seemingly different vehicles underscores a broader narrative of consumer unrest and the lengths individuals will go to protect their property and dissociate from controversy. As this trend continues, it reflects the complex interplay between brand loyalty, political affiliation, and personal identity among consumers today.

# Trump Suspends Aid to Ukraine, Citing Need for Gratitude and Peace Efforts



US media outlets have revealed that US President Donald Trump has temporarily halted all financial assistance to Ukraine. This move aims to evaluate President Volodymyr Zelensky's dedication to concluding the conflict with Russia. The decision, as per Fox News citing anonymous officials, is anticipated to be announced imminently. Furthermore, during his upcoming speech to the US Congress, President Trump is expected to discuss the Ukraine situation, coinciding with the implementation of significant tariff increases on imports from Canada, Mexico, and China.In response to inquiries at the White House regarding the prerequisites for recommencing dialogue with Ukraine, particularly about a deal involving Ukraine's substantial rare earth minerals, President Trump emphasized the need for more gratitude from Ukraine. He highlighted the unwavering support the US has offered Ukraine "through thick and thin." Moreover, when questioned about President Zelensky's concerns in London over the prolonged war with Russia, Trump expressed hope that Zelensky's fears would not materialize. He asserted that both Russia and the Ukrainian populace are eager to see the war's end. This stance serves to widen the gap between Zelensky and his nation, reflecting a narrative popular among Trump's Republican supporters.The tension between Trump and Zelensky was further exacerbated following a heated encounter at the Oval Office. Trump had previously labeled Zelensky a dictator and criticized his reluctance to hold elections, fearing defeat. Post the contentious meeting, Senator Lindsey Graham, a vocal advocate for Ukraine's resistance against the 2022 Russian invasion yet known for his unpredictable alliances, called for Zelensky's resignation. In a defiant response, Zelensky, maintaining his accountability solely to Ukrainian constituents, humorously offered Graham Ukrainian citizenship, enabling him to participate in voting him out.This series of events underscores the complexities within US-Ukraine relations, marked by diplomatic challenges and differing perspectives on leadership and conflict resolution. The unfolding narrative will likely have significant implications for both nations' futures, especially in light of the ongoing geopolitical tensions and the global community's watchful eye.

# Buffett Criticizes Trump's Tariffs Amid Global Trade Tensions



The imposition of hefty tariffs by US President Donald Trump on several countries, including Canada, China, and Mexico, has sparked significant concern. Renowned billionaire investor Warren Buffett has criticized this move as perilous, emphasizing the unpredictable consequences it could unleash on international trade relations. Buffett, known for his strategic investment insights, refrained from commenting on the current state of the US economy due to the complexities involved.Buffett humorously remarked, "The question in the economy is always, what's next? You always have to say that. This is good, it's the most interesting thing in the world right now. I'm not going to talk about it. It's tough. I really won't talk about it," highlighting his reluctance to delve into economic discussions amidst ongoing tensions. The investor's caution reflects the uncertainty surrounding the trade war's impact on the global economy.As a figure whose advice is eagerly anticipated by millions worldwide, Buffett's viewpoints carry substantial weight. Leading Berkshire Hathaway, he has overseen contributions of $101 billion in taxes to the US government over six decades, showcasing the immense scale of his financial influence. This financial commitment rivals the GDP of several smaller nations, underlining the significance of Buffett's critique of the trade war.The reciprocal measures taken by Canada, announcing a 25% tariff on $155 billion worth of American imports, exemplify the escalating tensions among the involved nations. The US's trade relationships are under strain, with imports from Canada and Mexico alone valued at $918 billion. China's promise of retaliation, particularly targeting American agricultural products, further complicates the situation.The fallout from Trump's tariffs has not been limited to diplomatic relations but has also adversely affected global stock markets. Significant downturns were observed in major Asian markets, including Japan's Nikkei, which fell by 1.8%, and notable declines in Hong Kong's Hang Seng and Australia's ASX 200. India's Sensex also experienced a decrease, dropping over 300 points, indicating widespread apprehension about the future of international trade and economic stability.In conclusion, the concerns raised by Warren Buffett over the US's trade war, initiated by President Trump, reflect deep-seated apprehension about the potential ramifications for global economic health and stability. The reciprocal tariffs and the ensuing market downturns underscore the far-reaching consequences of such policy decisions. As the situation continues to evolve, the world watches closely, hoping for a resolution that can mitigate the adverse effects on international trade relations.










## 'భారత్ - పాక్ తర్వాత ఇదే అసలైన మజానిస్తుంది' - స్టార్ క్రికెటర్ భార్య



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆసీస్ - భారత్ మధ్య తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ గెలిచి ఫైనలిస్ట్ కు చేరుకోవాలని భారత క్రికెట్ అభిమానులంతా బలంగా ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా కూడా భారత జట్టుకు ఆల్ ది బెస్ట్ చెప్పింది. ఆస్ట్రేలియాపై భారత్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసింది.

**కచ్చితంగా గెలుస్తాం..**

"కచ్చితంగా ఈ సెమీఫైనల్ మ్యాచ్ గెలవబోతున్నాం. భారత్ - పాక్ మ్యాచ్ తర్వాత క్రికెట్ లో ఆసక్తికరమైన పోరు భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఉంటుంది. గత కొన్నేళ్లుగా భారత్ - ఆసీస్ మధ్య పోరు ఎంత థ్రిల్లింగ్ గా ఉంటున్నాయో చూస్తూనే ఉన్నాం. అయినా నేనొక్కదాన్నే కాదు, భారత క్రికెట్ ఫ్యాన్స్ అందరూ ఈ సెమీఫైనల్ ను అధిగమిస్తాం అనే ధీమాతోనే ఉన్నారు. నా తరపున, ఈ ప్రపంచంలోని క్రికెట్ ఫ్యాన్స్ అందరూ తరఫున టీమిండియాకు ఆల్ ది బెస్ట్." అని రివాబా జడేజా చెప్పుకొచ్చింది.

**అదే ఫార్ములాతో బరిలోకి దిగాలని..**

ఈ సెమీ ఫైనల్ మ్యాచ్ దుబాయ్ వేదికగా జరగనుంది. అయితే దుబాయ్ పిచ్ స్పిన్‌కు సహకరిస్తున్న నేపథ్యంలో న్యూజిలాండ్‌కు అప్లై చేసిన ఫార్ములానే ఈ సెమీస్ మ్యాచ్ కు ఉపయోగించాలని మాజీలు సూచిస్తున్నారు. కివీస్ మ్యాచ్ లో నలుగురు స్పిన్నర్లతో ఆడి ఘన విజయం సాధించింది భారత్. అందుకే ఇప్పుడు ఆసీస్ మ్యాచ్ లోనూ నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని అంటున్నారు.

## 'రోహిత్ పట్ల ఎంతో గర్వంగా ఉన్నా' - బాడీ షేమింగ్‌పై షామా మేడమ్ యూటర్న్!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై కాంగ్రెస్ నాయకురాలు షామా మహమ్మద్ బాడీషేమింగ్‌కు పాల్పడటం తీవ్ర దుమారం రేపుతోంది. శమా చేసిన వ్యాఖ్యలు.. కేంద్ర అధికార - ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ గొడవగా మారిపోయింది. ఈ నేపథ్యంలో శమా మరోసారి తన వ్యాఖ్యలపై స్పందించారు. తాను చేసిన కాంట్రవర్సీ కామెంట్స్ పై యూటర్న్ తీసుకున్నారు! మీడియా ముందు దిద్దుబాటు చర్యలకు దిగారు.

**అతడి పట్ల గర్వంగా ఉన్నా..షామా :** మీడియా శమాను చుట్టుముట్టి ఆమె చేసిన కామెంట్స్ పై ప్రశ్నించగా.. "ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. నా పార్టీని ఇందులోకి లాగొద్దు. ఓ విషయం గురించి మాట్లాడే స్వేచ్ఛ మనకు ఉంది కదా. అదే నేను చేశాను. నేను కేవలం ఓ వ్యక్తి ఫిట్ నెస్ గురించి మాత్రమే మాట్లాడను. ఎవరినీ కించపరచలేదు. నేను రోహిత్ శర్మ పట్ల ఎంతో గర్వంగా ఉన్నాను." అని షామా తన వ్యాఖ్యలను సమర్థించుకుంది. అంతకుముందు కూడా "నేను రోహిత్ గురించి కేవలం సాధారణ కోణంలోనే మాట్లాడాను.ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే హక్కు కూడా మాకు లేదా?" అని అన్నారు.

**స్పందించిన కాంగ్రెస్.. :** ఈ గొడవ పెద్దది కావడంతో కాంగ్రెస్ పార్టీ కూడా కాంగ్రెస్ దిద్దుబాటు చర్యలకు దిగింది. షామా వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. షామా వ్యాఖ్యలు పార్టీ వైఖరిని ప్రతిబింబించవు అని వెల్లడించింది.

**ఫ్యాషన్ షోకు వెళ్లండి.. :** దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ కూడా ఈ వివాదంపై స్పందించాడు. క్రికెట్‌కు స్లిమ్ బాడీ అవసరం లేదని, నాణ్యమైన ఆటతీరు ఉంటే చాలని అన్నాడు. స్లిమ్‌గా ఉండేవాళ్లను కోరుకుంటే.. క్రికెట్ చూడటం మానేసి ఫ్యాషన్ షోలకు వెళ్లాలని సూచించాడు.

## సుధీర్‌బాబు మూవీ కోసం బాలీవుడ్ హీరోయిన్..!



సుధీర్ బాబు హీరోగా వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో రూపొందబోతున్న భారీ ఫాంటసీ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. గత ఏడాదిలోనే సినిమా అధికారిక ప్రకటన వచ్చింది. అంతే కాకుండా సుధీర్ బాబు లుక్‌ను రివీల్ చేశారు. చేతిలో త్రిశూలం పట్టుకున్న సుధీర్ బాబు వెనక పరమశివుడు ఉన్న పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఆలస్యం అయినా సుధీర్ బాబు ఒక గొప్ప ప్రాజెక్ట్‌ను చేయబోతున్నాడని చాలా మంది ఆ సమయంలో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల మహా శివరాత్రి సందర్భంగా జటాధర సినిమా పూజా కార్యక్రమాలు జరిగాయి. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌కి ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది.రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇన్నాళ్లు సస్పెన్స్‌గా ఉంచిన హీరోయిన్ విషయాన్ని రివీల్ చేయబోతున్నారట. టాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం 'జటాధర' సినిమాలో సుధీర్ బాబుతో పాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా నటించబోతుంది. టాలీవుడ్‌లో సోనాక్షి నటించబోతున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం. జటాధర సినిమాలో సోనాక్షి హీరోయిన్‌గా కనిపించనుందా లేదంటే మరేదైనా ముఖ్య పాత్రలో ఆమెను దర్శకుడు వెంకట్ కళ్యాణ్ చూపించబోతున్నారా అనే విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. సినిమాకి పాన్ ఇండియా అప్పీల్ కల్పించేందుకు గాను ఈమెను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి.మొత్తానికి సుధీర్ బాబు 'జటాధర' సినిమాపై అంచనాలు పెంచే విధంగా సోనాక్షి సిన్హాను నటింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఆమెకు కథ చెప్పారని ఈ నెల మూడో వారం లేదా నాల్గవ వారంలో జరిగే షూటింగ్ కోసం హైదరాబాద్ సైతం రాబోతుందనే వార్తలు వస్తున్నాయి. జటాధర సినిమాలో సోనాక్షి సిన్హా నటించడం ద్వారా కచ్చితంగా జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించే అవకాశాలు ఉంటాయి. తద్వారా ఈ తెలుగు సినిమా గురించి హిందీ ప్రేక్షకుల్లోనూ అంచనాలు, ఆసక్తి పెరిగే అవకాశాలు ఉన్నాయి. సోనాక్షి సిన్హా ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూనే ఉంది. గత ఏడాదిలోనూ ఈమె నటించిన సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.పవర్ ఫుల్ పాత్రలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా అనే అభిప్రాయం ఉంటుంది. అందుకే సోనాక్షి సిన్హాను జటాధర సినిమాలో ఎంపిక చేసి ఉంటారని, సినిమాలో ఉండే పవర్ ఫుల్ పాత్రకు ఆమె కచ్చితంగా న్యాయం చేస్తుందనే నమ్మకం, విశ్వాసంను సుధీర్ బాబు అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. చిత్ర యూనిట్ సభ్యులు జటాధర సినిమాలో సోనాక్షి సిన్హా నటిస్తుందా లేదా అనే విషయంలో అతి త్వరలోనే క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. సుధీర్ బాబు హీరోగా కమర్షియల్ సక్సెస్ అందుకుని చాలా కాలం అయింది. మరి ఈ సినిమాతో అయినా ఆయనకు సక్సెస్ దక్కేనా అనేది చూడాలి.

## రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్



మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.ఇప్పటివరకు ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్, చిరంజీవి-అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ - కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.అయితే, ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే.. రవితేజ మాస్ ఇమేజ్‌కు కిషోర్ తిరుమల నేరేషన్ ఎంతవరకు సరిపోతుందనేది. గత రెండేళ్లలో రవితేజకు వరుసగా నాలుగు ఫ్లాప్స్ వచ్చాయి. ముఖ్యంగా రావణాసుర, మిస్టర్ బచ్చన్ దారుణంగా డిజాస్టర్ అయ్యాయి. దీంతో రవితేజ మళ్లీ తన ఫామ్‌లోకి రావాలంటే స్ట్రాంగ్ హిట్ అవసరం. మాస్ జాతర సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలా ఆడుతుందో తెలియదు కానీ, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదలయ్యే సినిమా మాత్రం రవితేజ కెరీర్‌కు కీలకమవ్వనుంది. భారీ పోటీ ఉన్న ఈ సీజన్‌లో రవితేజ తన మార్కెట్‌ను నిలబెట్టుకోగలడా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## ప్రభాస్‌కి విలన్‌గా గోపీచంద్ హీరో!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి లవ్ అండ్ వార్ బ్యాక్ డ్రాప్ లో ఫౌజీ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఏమాత్రం గ్యాప్ ఇవ్వకుండా చిత్రీకరణ జరుపుతున్నారు. వీలైనంత వేగంగా ఫౌజీ పూర్తి చేసి తదుపరి సినిమాలు మొదలు పెట్టాలనే ధ్యాషతో ప్రభాస్ పని చేస్తున్నాడు. ఫౌజీలో డార్లింగ్ కి జోడీగా అమ్మాన్వీ నటిస్తోంది. అమ్మడు లాంచింగ్ రోజే కుర్రాళ్ల మనసు దోచేసింది.అయితే ఈ సినిమాలో ప్రభాస్ ని ఢీకొట్టే ప్రతి నాయకుడు ఎవరు? అన్నది ఇంత వరకూ బయటకు రాలేదు. ఆ పాత్ర గురించి పెద్దగా డిస్కషన్ కూడా సాగలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఆవిషయం లీకైంది. ప్రభాస్ ని ఢీకొట్టే విలన్ పాత్రకి బాలీవుడ్ నటుడు సన్ని డియోల్ ఎంపికై నట్లు వార్తలొస్తున్నాయి. ఫౌజీలో విలన్ రోల్ అయినా ఆ రోల్ కూడా క్లాసీగానే హైలైట్ అవుతుంది. హీరో-విలన్ మధ్య బలమైన యాక్షన్ సన్నివేశాలున్నాయని అవి ఎంతో స్టైలిష్ గానూ ఉంటాయట.ఈ నేపథ్యంలో ఆపాత్రకు సన్నిడియోల్ అయితే పర్ఫెక్ట్ సూటువుతుందని అతడిని ఎంపిక చేసినట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సన్ని డియోల్ సోదరుడు బాబి డియాలో సౌత్ లో విలన్ గా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. హిందీ సినిమా యానిమల్‌తోనే బాబి డియోల్ తెలుగులో ఫేమస్ అయిపోయాడు. దీంతో తెలుగు హీరోల చిత్రాల్లో విలన్ అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం విలన్ గా అతడు చాలా బిజీగా ఉన్నాడు.తాజాగా సన్నిడియోల్ కూడా విలన్ రోల్ లాక్ అయితే అన్నదమ్ములిద్దరు ఇండస్ట్రీలో కుమ్మేస్తారు. అయితే సన్ని డియోల్ బాలీవుడ్ లో హీరోగానూ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని సన్ని డియోల్ హీరోగా జాట్ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM